మంజుమాత ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పూజలు చేస్తున్న నరేష్‌గౌడ్, మోహన్‌గౌడ్ తదితరులు

జియాగూడ: కాగజ్‌గూడలోని శంకర్‌జీ, హనుమాన్‌జీ దేవస్థానంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మాలికా పురుత్తమ మంజు మాత ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు గొడిశాల నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోహన్‌గౌడ్ అనారు. శనివారం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు దేవేందర్ శర్మ, సుధాకర్ శర్మ నేతృత్వంలో మంజుమాత ఆలయ నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..సెప్టెంబర్‌లో జరిగే అయ్యప్ప స్వామి వార్షికోత్సవం నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేసి మాతేశ్వరిని ప్రతిష్ఠిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తాపార్టీ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పూర్ణచందర్, జ్ఞానేశ్వర్ గౌడ్, రాజ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, గోవింద్‌రావు, రామ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ ఆసుపత్రిలో వాటర్ ఫిల్టర్ల ఏర్పాట్లు



వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ తదితరులు

సుల్తాన్‌బజార్: రోగుల సౌకర్యార్థం స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈఎన్‌టీ ఆసుపత్రిలో వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. శనివారం కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, మంచుకొండ ఫౌండేషన్ చైర్మన్ మంచుకొండ ప్రకాశంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచుకొండ ఫౌండేషన్ వారు శుద్ధిచేసిన చల్లని తాగునీరు అందించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. మంచుకొండ ప్రకాశం మాట్లాడుతూ..ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు దాహార్తిని తీర్చేందుకు తమ సంస్థ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు రవికుమార్, సురేందర్, అరుణ్‌కుమార్, వరుణ్, డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్, ఎల్‌ఎస్.రెడ్డి, ఆనందచార్య, దుర్గాప్రసాద్, రవిశంకర్, రాజేందర్ పాల్గొన్నారు.

పాతబస్తీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



లలితాబాగ్‌లో ఎన్నికల ప్రచారం పాల్గొన్న మాధవీలత

చాంద్రాయణగుట్ట: బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలత చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బంగారు మైసమ్మ ఆలయం నుంచి తాళ్లకుంట, నల్లవాగు, పూల్‌బాగ్, రెడ్డిబస్తీ, కృష్ణారెడ్డినగర్ మీదుగా పాదయాత్ర చేసుకుంటూ శివాజీనగర్‌కు చేరుకున్నారు. శివాజీనగర్‌లో శివాజీ మహరాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బస్తీలలో ప్రజలను పలకరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. లలితాబాగ్ సాయిదామంలో ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పుగూడ జెండా, లలితాబాగ్ రైల్వేబ్రిడ్జి, వినాయకానగర్, కాళికానగర్, భయ్యాలాల్‌నగర్, మారుతీనగర్, తానాజీనగర్ ఆమె పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మజ్లిస్ పార్టీ కారణంగానే పాతబస్తీ దశాబ్దాల తరబడిగా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, చాంద్రాయణగుట్ట సీనియర్ నాయకులు కొడీ మహేందర్, గ్యార ప్రభాకర్, మాదరి చంద్రశేఖర్, తాడెం శ్రీనివాసారావు, ఎడ్ల పండరీనాథ్, జాలిగం చిరంజీవి, పొన్న శ్రీనివాసారావు, పెండెం లక్ష్మణ్ పాల్గొన్నారు.

కనుల పండువగా ఆలయ వార్షికోత్సవం



వేడుకల్లో రమేష్, గాజుల ప్రశాంత్, చలువాది శ్రీకాంత్



పూర్ణాహుతిలో పాల్గొన్న భక్తులు

చార్మినార్: మీరాలం మండి మహంకాళేశ్వర ఆలయం 8వ వార్షికోత్సవ వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు కాట రమేష్, గాజుల ప్రశాంత్, చలువాది శ్రీకాంత్ తదితరుల ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున 3 గంటల నుంచి పూజలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సుప్రభాత సేవ, దేవతాభిషేకాలు, దీపారాధన, వార్షికోత్సవ సంకల్పం, విఘ్నేశ్వర పూజ, రక్షాబంధనం తదితర కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం బ్రహ్మాది మండల స్థాపన, లక్ష్మి స్థాపనం, రుద్రపీఠ స్థాపనం, ఆంజనేయ, సుబ్రహ్మణ్య స్థాపనం, నవగ్రహ దేవత పూజ, నవగ్రహ హోమం, గణపతి హోమం, రుద్ర హోమం, మండల హోమం, చండీహోమం, మహా పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. మహా నైవేద్యం అనంతరం భక్తులందరికీ మధ్యాహ్నం 2 గంటలకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



గన్‌ఫౌండ్రీ: నూపుర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ నృత్యగురువు ఉదయ్ రేణుకా శిష్యురాలు భావన కూచిపూడి నృత్య రంగప్రవేశం శనివారం రవీంద్ర భారతిలో కనుల పండువగా సాగింది. వివిధ అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి మైసూరారెడ్డి, డ్రీమ్‌వ్యాలి సీఎండీ కంచర్ల సంతోష్‌రెడ్డి, వాసవి అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, గోరంట్ల, కానిసెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శాస్త్రీయ కళలు మన వారసత్వ సంపద



భవానీశంకర్‌ను సన్మానిస్తున్న రమణరావు తదితరులు

గన్‌ఫౌండ్రీ: భారతీయ శాస్త్రీయ కళలు మన వారసత్వ సంపద అని బుల్లితెర నటుడు భవానీశంకర్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో భారత ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ల 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో రాణిస్తున్న కళాకారులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ కళలు కనుమరుగవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. అంతకు ముందు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు నాట్య గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుల్లితెర నటి జ్యోతిరెడ్డి, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, భారత్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షురాలు లలితరావు, ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేవీ రమణరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సంతోష్‌గుప్తా, మమతా గుప్తా



సంతోష్‌గుప్తాకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటున్న దీపాదాస్ మున్షీ

అబిడ్స్: తెలంగాణ ఉద్యమనేత, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సంతోష్‌గుప్తా, గన్‌ఫౌండ్రీ మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీకి వారు రాజీనామా చేసి శనివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ గుప్తా, మమత గుప్తా మాట్లాడుతూ..గోషామహల్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్ నలుమూలలా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారీతో విజయం సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. అన్నివర్గాల ప్రజలు దానం నాగేందర్‌ను గెలిపించేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ నగర అధ్యక్షుడు రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలి



డబీర్‌పురా: పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని శనివారం డబీర్‌పురా నూర్‌ఖాన్‌బజార్‌లో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఎమ్మెల్సీ రియాజుల్ హసన్ హఫందీ, కార్పొరేటర్లు నస్రీన్ సుల్తానా, సోహేల్ ఖాద్రీలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్లిస్ పార్టీ పాతబస్తీలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మజ్లిస్ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఉగాది కవి సమ్మేళనం



గోల్కొండ: సంస్కార భారతీ గోల్కొండ బాగ్ భాగ్యనగర్ ఆధ్వర్యంలో శనివారం కార్వాన్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో ఉగాది సంబరాలు, కవి సమ్మేళనం జరిగింది. రాష్ట్ర జానపద సంగీతం, ప్రముఖ్ సంస్కార భారతీ పదాల దత్తాత్రేయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు చెందిన రావుల కేశవ రావు, వజ్రలింగం ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు తామర్ల వెంకటేశ్వర్లు, జమాల్‌పూర్ గంగాధర్, డాక్టర్ జి.రామ్‌మనోహర్, ఎం.శ్రవణ్, సుకన్య మాతాజీ ఉగాది ప్రాముఖ్యం, సంస్కృతి, సాంప్రదాయాలపై చక్కని కవితలు వినిపించారు. అదే విధంగా అయోధ్యలో ప్రతిష్ఠించిన పవిత్రమైన శ్రీరాముడిపై సైతం చక్కగా వివరించారు.

మత్తు పదార్థాల నివారణకు సహకరించాలి



గౌలిపురా: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్ సూచించారు. మొఘల్‌పురా స్టేషన్ పరిధిలోని ఫంచ్‌మోహల్లా కమాన్ వద్ద శనివారం ఆటో డ్రైవర్లు, దుకాణాల నిర్వాహకులకు ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నాగదుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..మత్తు పదార్థాలు, వైట్నర్లు, ఇతర పదార్థాల విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్న ఆటో డ్రైవర్లు, దుకాణాల నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఫార్మసిస్టుల సమస్యలపై పోరాడుతాం



సుల్తాన్‌బజార్: ఫార్మసిస్ట్‌లకు వారి అర్హత ప్రకారం మెరుగైన జీతభత్యాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం కోఠిలోని డీఎంహెచ్‌ఎస్ క్యాంపస్‌లో పీఆర్‌సీ సాధన కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ..ఫార్మసిస్టుల విద్యార్హతలు, విధుల ప్రాముఖ్యతను బట్టి పీఆర్‌సీలో మంచి జీత భత్యాలు రావడానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 23న ఫార్మసిస్ట్‌ల సమస్యలపై వర్క్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఫార్మసిస్టులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌బాబు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, కోశాధికారి యాదయ్య, ముత్తార్ అహ్మద్, శంకర్, హుస్సేని ఖలీల్, మమత పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో ఎగ్జిబిషన్లు



లంగర్‌హౌస్: ఎగ్జిబిషన్లు అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. లంగర్‌హౌస్ సంగం వద్ద రాబ్బన్ ఏర్పాటు చేసిన ఇన్‌ఫాస్ట్ హ్యాండ్‌లూమ్ హ్యాండిక్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఎగ్జిబిషన్‌లో కార్పొరేటర్లు, నాయకులతో తిరిగి సరదాగా గేమ్స్ ఆడుతూ అందరిని ఆశ్చర్యపరిచారు. అనంతరం నిర్వాహకులు రాబ్బన్ మాట్లాడుతూ.. ఈ కాలంలో ఇలాంటి గేమ్స్‌ను కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తుండగా సామాన్య ప్రజలు ఆ ధరలకు జంకుకొని ఆటలకు దూరంగా ఉంటున్నారన్నారు. ఇలాంటి ఎగ్జిబిషన్లను నిత్యం తాము ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ అజీం, అఫ్రోజ్ ఖాన్, కార్పొరేటర్లు అమీరుద్దీన్, నసీరుద్దీన్, మాతంగా రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ విజయం ఖాయం



రుద్రరాజును సన్మానిస్తున్న కురాకుల కృష్ణ

గోల్కొండ: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు గెలుచుకోని విజయ ఢంకా మోగించడం ఖాయమని ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఇడుగు రుద్రరాజు అన్నారు. శనివారం సీనియర్ నాయకుడు కురాకుల కృష్ణ ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సమర్థవంతమైన పాలనలో కాంగ్రెస్ బాగా పుంజుకుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు విద్యార్థులు మద్దతుగా నిలిచి గెలిపించాలని ఆయన కోరారు. వైగంటి రాంబాబు, ఏపుగంటి వెంకన్నబాబు ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



నివాళులర్పిస్తున్న పులిపాటి రాజేష్‌కుమార్

దూద్‌బౌలి: అంబేద్కర్ జయంతిని శనివారం హుస్సేనీఆలంలోని ఫ్రాబెల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ బహదూర్‌పురా ఇన్‌చార్జి పులిపాటి రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమానకి నిరంతరం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



మహ్మద్ ఆజాం (ఫైల్)

అబిడ్స్: వ్యక్తి అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చేటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అస్లాం తెలిపిన వివరాల ప్రకారం..బేదరివాడిలో నివసించే మహ్మద్ ఆజాం (34) మంగళ్‌హాట్‌లో పంక్చర్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 2న పంక్చర్ దుకాణం నుంచి వెళ్లిన మహ్మద్ ఆజాం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు మంగళ్‌హాట్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మదన్‌మోహన్



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మదన్‌మోహన్

జియాగూడ: జియాగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దివంగత జగదీష్ తనయుడు లక్ష్మీనరసింహానగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయ ప్రతినిధి మదన్‌మోహన్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొట్టురామ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను సన్మానించి పార్టీలో చేరారు. అనంతరం బొట్టురామ్ మాట్లాడుతూ..గతంలో జియాగూడలో దివంగత జగదీష్ ఎన్నో సేవలందించాడని ఆయన కుమారుడు మదన్‌మోహన్ కూడా ప్రజా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు.

శోభాయాత్ర రూట్‌ను పరిశీలించిన డీసీపీ



చాంద్రాయణగుట్ట: ఈ నెల 17న ఉప్పుగూడలో నిర్వహించనున్న శ్రీరామ శోభాయాత్రను పురస్కరించుకొని సౌత్ ఈస్ట్ డీసీపీ డి.జానకీ పరిశీలించారు. శోభాయాత్ర నిర్వాహకుడు తాడెం శ్రీనివాసారావు, సంతోష్‌నగర్ ఏసీపీ మహ్మద్ గౌస్‌లతో కలిసి ఆమె ఉప్పుగూడ, అరుంధతి కాలనీ, ఛత్రిమేట్, శంకర్‌బాగ్, రక్షాపురం, భూలక్ష్మీ ఆలయం, న్యూ రక్షాపురం, సాయిబాబానగర్, శివాజీనగర్, అశోక్‌నగర్, ఉప్పుగూడ మహంకాళి ఆలయం వరకు గల రూట్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. శోభాయాత్రలో ఎన్ని శకటాలు ఉంటాయి.. ఎంత మంది భక్తులు పాల్గొంటారు.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

హైదరాబాద్ సీటు బీజేపీదే



సీనియర్ బీజేపీ నాయకుడు ఆలే భాస్కర్‌తో బీజేపీ నాయకులు

గోల్కొండ: ఈసారి హైదరాబాద్‌లో మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఓడిపోవడం ఖాయమని బీజేపీ సీనియర్ నాయకుడు ఆలే భాస్కర్ అన్నారు. గుడిమల్కాపూర్, కార్వాన్‌లకు చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆలే భాస్కర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలు తమ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో బీజేపీ అభ్యర్థి మాధవీలత రికార్డు మెజార్టీతో అసదుద్దీన్‌ను ఓడించడం ఖాయమన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు కే.మహేందర్, బీజేపీ హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, జోన్నకుంటి మధుసుధన్ తదితరులున్నారు.

వైభవంగా చైత్ర నవరాత్రి వేడుకలు



పూజల్లో మహంకాళి ఆలయ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్

జియాగూడ: జియాగూడ మహంకాళి ఆలయంలో దేవి చైత్ర నవరాత్రి మాతేశ్వరీ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మాతేశ్వరీని కాత్యాయని దేవీగా అలంకరించి భక్తులకు దర్శన సౌభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ.. మహంకాళి అమ్మవారికి ప్రతిరోజూ పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, యజ్ఞమహోత్సవం, అఖండ హారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.

'తెలంగాణలో మోదీ హవా బలంగా వీస్తోంది'



ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న దేవర శ్రీనివాస్ తదితరులు

గోల్కొండ: బీజేపీ ప్రజాభిమానం ముందు అన్ని పార్టీలు తుస్సు మనడం ఖాయమని బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు బీజేపీ హైదరాబాద్ పార్లమెంటు క్యాంపెన్ ఇన్‌చార్జి దేవర శ్రీనివాస్ ఆయనను కలిశారు. శనివారం ఆయన బీజేపీ సీనియర్ నాయకుడు ఈటల రాజేందర్‌ను కలిశారు. తెలంగాణలో ప్రస్తుతం ప్రధాని మోదీ హవా బలంగా వీస్తోందన్నారు. మోదీ ప్రజాబలమే తమ పార్టీకి రక్షణ కవచం లాంటిదన్నారు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు, పరిపాలన తీరు వల్ల మన దేశం అగ్రరాజ్యంగా రూపొందుతుందని అన్నారు. ఆయన వెంట ప్రభు పూజారి ఉన్నారు.

ఘనంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవం



నాంపల్లి: నిలోఫర్ ఆసుపత్రి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆవిర్భావ సంఘం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను శనివారం నిలోఫర్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జెండా ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి హాజరయ్యారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండు రవీందర్, ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ప్రతి ఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యనిర్వాహక కార్యదర్శి జి.శ్రీనివాస్, నేతలు ఎల్లేషం, రాజ్‌కుమార్, రాజ్‌మణి, విజయలక్ష్మి, రామ్మోహన్, ప్రసాద్, శ్రీనివాస్, ప్రవీణ్, సందీప్, అశోక్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కేఎస్.ఆనంద్‌రావు



చార్మినార్: సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద్య పూర్వకంగా కలిసి హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి విషయంపై చర్చించినట్లు టీపీసీసీ కార్యదర్శి కేఎస్.ఆనంద్‌రావు తెలిపారు. శనివారం మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన నాయకులతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన తాను కొద్దిసేపు పార్లమెంట్ ఎన్నికలపై చర్చించినట్లు.. తాను హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయడానికి ఇప్పటికే దరఖాస్తు చేసిన విషయం సీఎం దృష్టికి తెచ్చినట్లు కె.ఎస్.ఆనంద్‌రావు తెలిపారు.

వేణు మాధవుడిగా స్వామి వారు

లంగర్‌హౌస్: వేణు మాధవుని రూపంలో కొలువుదీరిన స్వామి వారిని దర్శించి భక్తులు శ్రీకృష్ణుని నామస్మరణలో పునీతులయ్యారు. జానకీ సమేత వీరవెంకట విజయరాఘవ స్వామి ఆలయంలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పీఠాధిపతి 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో వేదపండితులు రాజనర్సింహచారి సుదర్శన హోమం నిర్వహించారు. వేణుమాధవున్ని లంగర్‌హౌస్ వీధుల్లో ఊరేగించి అర్ధరాత్రి వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు.